# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 129 సోమవారం 16-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రై కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## మహాశివరాత్రి సందర్భంగా పాత చిలుకూరు శివాలయంలో అభిషేకాలు పూజలు, అన్నదాన కార్యక్రమం



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు ఫిబ్రవరి 15 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మన పాత చిలుకూరులో గల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి మరియు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,ఆధ్వర్యంలో ప్రత్యేకమైనటువంటి పూజా కార్యక్రమాలు, అభిషేకములు, అనంతరం దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మాండమైనటువంటి కోలాట ప్రదర్శన తదనంతరం గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ గారి ఆధ్వర్యంలో అద్భుతమైనటువంటి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొల్లుపుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు దాతలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు, యువకులు పాల్గొనడం జరిగింది.



# నేనే రాజు, నేనే మంత్రి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో చేసిన "నేనే రాజు.. నేనే మంత్రి" అనే వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. విపక్షాలు ఈ వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని రేవంత్ రెడ్డిలో అహంకారం పెరిగిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పించాయి. అయితే, ఈ విమర్శల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తాను ఆ ఉద్దేశంతో ఆ మాటలు అనలేదని, తన మాటలను కొందరు కావాలనే వక్రీకరించారని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి తాను "నేనే సీఎం.. నేనే మున్సిపల్ మంత్రిని" అని చెప్పానని, పాలనాపరమైన బాధ్యతలను గుర్తు చేస్తూ ఆ వ్యాఖ్యలు చేశానని రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల బాధ్యతను తాను భుజాన వేసుకున్నానని, ఆ ఎన్నికల్లో వచ్చే ఫలితాలకు పూర్తి బాధ్యత తనదేనన్న అర్థంలో ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన వెల్లడించారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటూనే, కీలకమైన మున్సిపల్ శాఖను కూడా తన వద్దే ఉంచుకున్నానని, కాబట్టి క్షేత్రస్థాయిలో జరిగే అభివృద్ధికి, రాజకీయ పరిణామాలకు తానే జవాబుదారీ అని ఆయన పేర్కొన్నారు. కేవలం అధికారం చేతిలో ఉందని గర్వంతో అన్న మాటలు కావని, బాధ్యతను స్వీకరించే క్రమంలో వచ్చిన మాటలని ఆయన క్లారిటీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, అక్కడ గెలిచినా.. ఓడినా ఆ క్రెడిట్ లేదా డ్యామేజ్ తనకే చెందుతుందని ఆయన అంతరార్థం. రాజకీయాల్లో ప్రత్యర్థులు చిన్న విషయాన్ని కూడా భూతద్దంలో చూపిస్తారని, తన విషయంలోనూ అదే జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. పాలనలో పారదర్శకత కోసం, వేగవంతమైన నిర్ణయాల కోసం కొన్ని కీలక శాఖలను ముఖ్యమంత్రి తన వద్ద ఉంచుకోవడం పరిపాటేనని, ఇందులో విమర్శించాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ శ్రేణులు కూడా సమర్థిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఈ తాజా వివరణతో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలోనూ, రాజకీయ వేదికల పైన జరుగుతున్న చర్చకు తెరపడినట్లయింది.



## రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించిన ఆదిత్య స్కూల్.





- విద్యార్థుల మానసిక ఉల్లాసానికి చదువుతో పాటు క్రీడలు భాగస్వామ్యం చేయాలి.
- కరస్పాండెంట్ కొండపల్లి హైందవి.


క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 15 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ నందు మహా శివరాత్రి సందర్భంగా ఆదిత్య స్కూల్ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జబీనా మరియు ఓరుగంటి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ పిల్లలలో నైపుణ్య అవగాహన మరియు ఆటలు ,పాటల వలన విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని అలాగే విద్యార్థులలో ఆరోగ్యకరమైన వాతావరణం కలిగి ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పిల్లలు చదువు పట్ల బాగా ఆసక్తి చూపిస్తూ ఉండాలి అదేవిధంగా ఈ స్కూల్ లో ఏ ఐ కి అనుగుణంగా పాఠాలు బోధించడం పిల్లల భవిష్యత్ కి ఎంత అవసరమని అని ఆదిత్య స్కూల్ యాజమాన్యాన్ని కొనియాడారు.




ఈ కార్యక్రమంలోఅతిథులు డాక్టర్ జబీనా, తిరిపిశెట్టి సుశీల , ఓరుగంటి శ్రీనివాసరావు, అరుణ, ఉపాధ్యాయులు గూడూరు అంజనీ సన, యాస్మిన్, అంజూం తదితరులు పాల్గొన్నారు.

# అతను ఒక కాంగ్రెస్ సైనికుడు.





ఉత్తమ్ దంపతులంటే ఇష్టం.
పెదలంటే ప్రాణం, కష్టాల్లో ఆదుకునే గుణం.
అందరి సుపరిచితుడు.
అనునిత్యం కోదాడ ప్రజలను కంటికి రేప్పల కాపాడుకునే వ్యక్తి.
అతనే కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 15 ( జిల్లా బ్యూరో )

కాంగ్రెస్ పార్టీని ఒక పార్టీ లాగా భావించే వ్యక్తి కాదు. కాంగ్రెస్ పార్టీలో ఒక సైనికుడిలా ప్రజలను కాపాడుతూ ప్రజల తరఫున ప్రజావేదికై సమస్యలను తీర్చే నాయకుడిలాగా పనిచేసే వ్యక్తి గా పేరుపొందారు. సూర్యాపేట జిల్లా కోదాడ కు చెందిన మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు. కోదాడ పట్టణంలో 1952 జన్మించారు. చిన్నప్పటి నుండి పేద ప్రజలంటే ప్రాణం, కష్టాల్లో ఎవరైనా ఉంటే ఆదుకునే గుణం, అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం. మొదటిసారిగా వార్డు నెంబర్ గా గెలిచి, ఎంపీటీసీ చేస్తున్న సమయంలో ప్రజలకు అత్యంతమైన సేవలు అందించి పేరుపొందారు. తరువాత సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఎర్నేని బాబుకు సర్పంచ్ గా నిలబడితేనే మాకు న్యాయం జరుగుతుందన్న పేద ప్రజల కోరిక మేరకు 1995 నుండి 2001 వరకు కోదాడ సర్పంచ్ గా విధులు నిర్వహించారు. కోదాడ గ్రామ పంచాయతీకి ఎర్నేని బాబు సర్పంచ్ ఉన్నప్పుడు ప్రభుత్వం నుండి నిధులు లేక సొంత ఖర్చు పెట్టుకోని పేద ప్రజల దాహం తీర్చాలనే కోరిక మేరకు పెద్దవ్వ బావి, అంబేద్కర్ కాలనీలో బావి, శ్రీమన్నారాయణ కాలనీలో బావి, బాలాజీ నగర్ బావి, అయ్యప్ప స్వామి సన్నిధిలో ఉన్న బావి తవ్వించి, లక్ష్మీపురం, శ్రీరంగాపురం గ్రామాల్లో నీళ్ల సమస్యతో అల్లాడుతున్న ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. అన్ని బావిల నుండి పైప్ లైన్ కలిపి ఒకచోటకు నీరు వచ్చేటట్టు చేసి, ఆనాడు నీళ్లకు కరువు లేకుండా చేశారు. ఎర్నేని బాబు సతీమణి కుసుమ 2006 నుండి 2010 వరకు కోదాడ సర్పంచ్ గా విధులు నిర్వహించారు. అదే సమయంలో కోదాడ ప్రజలు అంధకారంలో ఉంటే చూస్తూ ఉండలేక అప్పటి ప్రభుత్వాల వెంటపడి వాయిల సింగారం, అనంతగిరి, రోడ్డు వెళ్లే దారిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా హుజూర్ నగర్ రోడ్డు, శ్రీరంగాపురం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. అప్పట్లో ఆరకోర నిధులే అయినా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పెట్టించారు. గత ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లను చూస్తే హాస్యాస్పదంగా ఉందని ఎర్నేని బాబు అన్నారు.రోషమ్మ వీధి, డాక్టర్ రామారావు వీధి, కరణ్ నాయర్ వీధి, ఈ వీధుల్లో వేసిన రోడ్లు ఎన్ని సంవత్సరాలు అవుతుందో తెలుసుకోండి. సర్పంచ్ గా ఉండి నాణ్యతమైన మెటీరియల్స్ వాడి ఇప్పటికీ స్టీల్ రోడ్డు గా ఉంది. పేదల పెన్నిధి గా

పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే వ్యక్తి కాదనీ, కోదాడ మాజీ ఎమ్మెల్యే పై ప్రజల తరఫున ఘాటు విమర్శలె చేశారు. కరోనా సమయంలో 3 వంతుల సున్నం కలిపితే,1 వంతు బ్లీచింగ్ కలిపి చల్లుతున్నారని ప్రజల తరఫున నిలదీశారు. కోదాడ పట్టణ పారిశుధ్యం, పట్టణ ప్రగతి, పట్టణంలో ఎన్ని మొక్కలు నాటారో దాన్ని వివరాలు ఇప్పటికీ చెప్పలేదు. మున్సిపల్ చైర్ పర్సన్ ను అనుభవం లేని వ్యక్తులను పెట్టి తా అంటే తందన ఆడించిండు. ఎర్నేని బాబు వెంట పేద ప్రజలు ఎక్కువగా ఉంటారు. వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే వ్యక్తిని కాదని, అప్పటి నాయకుల నుండి వచ్చిన నోటి మాట.

రైతుల కష్టాలు, అన్నదాతల బాధలు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉన్నప్పుడు తెలిసింది.

రైతుల కష్టాలు, అన్నదాతల పడే బాధలు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్నప్పుడు తెలిసిందని ఎర్నేని బాబు అన్నారు. ఎండకు ఎండి, వానకు తడిసి, నోటికొచ్చిన పంట నీటి పాలవుతుంటే, ఆ రైతు పడే భాద అంత ఇంత కాదు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాధ్యతలు అప్పట్లో అప్పగించారు. అప్పటినుండి పదవిలో ఉన్న లేకున్నా రైతుకు ఏ కష్టం వచ్చినా రైతు పక్షాన నిలబడి పోరాడుతూ ఉంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కాగిత రామచంద్రపురం వద్ద ఎడమకాలువ కట్ట తెగడంతో నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్న దృశ్యాన్ని జీర్ణించుకోలేక హుటాహుటిన ఎడమ కాలువను సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, సత్వరమే పనులు పూర్తి కావాలని అధికారులను సూచించారు. మహర్నిశలు శ్రమిస్తున్న అధికారులను పూలమాలలు వేసి అభినందించారు. వరద బాధితులకు వెన్నుదన్నుగా ఎర్నేని బాబు.

ఇటీవల కురిసిన భారీ వర్షానికి కోదాడ పట్టణం అతలాకుతలమైన విషయం తెలిసిందే. వరదలోను ప్రతి వీధి వీధిన తిరిగి ప్రజల బాగోగులు చూసుకుంటూ వరదల్లో ఉన్న కుటుంబాలకు అధికారులకు చెప్పి సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఉన్న వ్యక్తి వరదలో కొట్టుకుపోయిన కుటుంబాన్ని పరామర్శించారు. మరో వ్యక్తి వరదలో కొట్టుకుపోయిన కుటుంబాన్ని ఓదార్చారు. అనునిత్యం ప్రజల కోసమే పాటుపడే వ్యక్తి ఎర్నేని బాబు. ఉత్తమ్ దంపతులు అంటే ఇష్టం.

మాటల్లో గాంభీర్యం. ముక్కుసూటితనం కెప్టెన్ నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి రెండున్నర దశాబ్దాలుగా ఓటమిలేని నేతగా అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రతినిత్యం వహించి, పాలనలో అత్యుత్తముడిగా, సుదీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపిన మార్గదర్శికుడి గా నిలుస్తున్నారని తెలిపారు. ఉత్తమ్ కోదాడలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఎమ్మెల్యే గెలుపు లో ముఖ్యపాత్ర పోషించానని తెలిపారు. ఉత్తమ్ దంపతుల పై ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని తెలిపారు. పేద ప్రజల తరఫున పోరాడే వ్యక్తులు కాబట్టే ఉత్తమ్ దంపతులంటే ఇష్టమని తెలిపారు. కరోనా కష్టకాలంలో వైకుంఠ రథం సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి ఆపద్బాంధవుడుగా కరోనా కాలంలో కోదాడ పట్టణంలో ఎంతో మందిక కరోనా మహమ్మారికి గురై ప్రాణాలు కోల్పోయారు. కరోనా కారణంగా పాడే మోయడానికి జనం భయపడుతున్న సమయంలో బాధలో ఉన్న ఆ కుటుంబానికి నేనున్నాను అంటూ అంతిమ సమస్కారాలకు సొంత ఖర్చులతో వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి విషాదంలో ఉన్నవారికి ఆస్రాను, ధైర్యాన్ని ఇచ్చారు. నాటి నుండి నేటి వరకు వైకుంఠ రథంతో అంతిమ సంస్కారాలు అందిస్తున్నారు.

## చిలుకూరు లో నూతన మసీదు ప్రారంభోత్సవం కార్యక్రమం.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. ఫిబ్రవరి 15 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలోని ముస్లిం సోదరులు ఆదివారం కొత్తగా నిర్మించుకున్నటువంటి మజీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు ని మరియు చిలుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె. సొందు మియా ని గ్రామ ముస్లిం పెద్దలు మరియు హిందువులు మతసామరస్యాన్ని చాటుకుని ఒకరినొకరు అభినందించుకొని ఘనంగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా చిలుకూరు మండలానికి చెందిన అన్ని గ్రామాల ముస్లిం సోదరులు సోదరీమణులు హాజరై ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొని మరియు మసీద్ మొలానా ముస్లిం పెద్దలు గ్రామ హిందువులతో కలిసి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాషా, షరీఫ్ మునీర్, షాకీర్, కన్నం సాబ్ ఖాజా హమీదు రహీం, వీరభద్రం, చంద్రయ్య, రమేష్ వెంకటేశ్వర్లు, నరేష్, పండు, శేషు, మరియు గ్రామ ప్రముఖులు, పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఎన్నిక..






క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మోతే. ఫిబ్రవరి 15 ( జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం కొత్తగూడెం గ్రామం లో మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా మంచికంటి గంగాధర్ రెడ్డి గారిని ఎన్నుకోవడం జరిగింది ఆనంతరం శాలువాతో సన్మానించి శుభాకంక్షలు తెలపడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాలు దాటుతున్న కోదాడ వారాహి డ్యాన్స్ అకాడమీ.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 15 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణానికి చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు మహా శివరాత్రి సందర్భంగా విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో నాట్య ప్రదర్శన భక్తులను ఆక్కట్టుకుంది. దేశంలో ఎక్కడ అయినా దేవస్థానంలలో ఉత్సవాలు జరిగిన కోదాడకు చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ వారికి ఆహ్వానం అందించడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా వారాహి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ మేకల వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పటికీ 5 రాష్ట్రాలలో నృత్య ప్రదర్శన అందించామని ఎంతో మంది ప్రముఖుల చేతుల మీదగా అవార్డులు మరియు సర్టిఫికెట్స్ కూడా తీసుకున్నామని అలాగే లింకా ఆఫ్ బుక్ లో కూడా పేరు నమోదు చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవి, హవీష్ణ, శ్రీ ధన్య, ఆరాధ్య, హర్షిని ప్రియ, వర్షిని, భూమిక, సంస్కృతి, శశి ప్రియ, సహస్ర దివ్య, పర్ణిక, హారిక, తనిష్క, సాత్విక్, నాగ సహస్ర కృష్ణ, లేక్షన తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పురపాలక సంఘం వార్డు మెంబర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 15 ( జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు పురపాలక సంఘములకు రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా కోదాడ పురపాలక సంఘం కార్యాలయంలో సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ కోదాడ పురపాలక సంఘం నూతనంగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్లు మరియు చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవం తేదీ. 16-02-2026 నాడు ఉదయం 10 గంటలకు నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు మెంబర్ యొక్క ప్రమాణ స్వీకారం కార్యక్రమం మరియు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ల ఎన్నిక కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఇట్టి కార్యక్రమంలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొనవలసినదిగా కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో కోదాడ రెవిన్యూ డివిజన్ అధికారి సూర్యనారాయణ, కోదాడ కమిషనర్ శ్రీమతి రమాదేవి మరియు ఇతర కార్యాలయం సిబ్బంది పాల్గొనవలసిందిగా కోరనైనది.

కమిషనర్.

కోదాడ పురపాలక సంఘం.

## కొత్త ఉద్యోగంలో చేరిన జేడీ లక్ష్మీనారాయణ..




సీబీఐలో జేడీగా పని చేసిన వీవీ లక్ష్మీనారాయణ.. కొత్త జాబ్‌లో చేరారు. మేఘా ఇంజినీరింగ్ కంపెనీ అనుబంధ సంస్థ అయిన ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ విషయాన్ని ఆ సంస్థే స్వయంగా వెల్లడించింది. మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్, తర్వాత ఎంటెక్ చదివిన లక్ష్మీనారాయణ.. ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టడానికి ముందు అశోక లేల్యాండ్‌లో పనిచేశారు. ఇప్పుడు మళ్లీ ఈవీ ట్రాన్స్‌లో చేరారు. వాసగిరి వెంకట లక్ష్మీనారాయణ.. ఈ పేరు చెప్పగానే చాలా మందికి ఆయనెవరో గుర్తు రాకపోవచ్చు. కానీ జేడీ లక్ష్మీనారాయణ అంటే చాలు ఠక్కున గుర్తుపడతారు. సీబీఐ అధికారిగా జగన్ అక్రమాస్తుల కేసు సహా అనేక హై ప్రొఫైల్ కేసులను దర్యాప్తు చేయడంతో ఆయన పేరు అప్పట్లో మార్మోగింది. మహారాష్ట్ర కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన వీవీ లక్ష్మీనారాయణ .. ముంబైలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ జనరల్‌గా పదవీ విరమణ పొందారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చిన ఆయన జనసేన తరఫున విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2023లో జై భారత్ నేషనల్ పార్టీ పేరిట సొంత పార్టీ పెట్టారు. అంతకు ముందు తూర్పుగోదావరి జిల్లా ధర్మవరంలో ఆయన పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం కూడా చేశారు. ఆయన కుమారుడు కూడా ఆలిండియా సర్వీసులో పని చేస్తున్నారు. జేడీ లక్ష్మీనారాయణ తాజాగా ఓ ఉన్నత ఉద్యోగంలో చేరారు. ఈవీట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆపరేషన్స్ విభాగంలో వైస్ ప్రెసిడెంట్‌గా ఆయన చేరారు. ఈవీ ట్రాన్స్ అనేది మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ ( మెయిల్)కు అనుబంధ సంస్థ. ఐపీఎస్ అధికారిగా దాదాపు మూడు దశాబ్దాలపాటు సుదీర్ఘ సేవలు అందించిన జేడీ లక్ష్మీనారాయణను ఈవీట్రాన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా తీసుకోవడానికి కారణం ఉంది. జేడీ లక్ష్మీనారాయణ ఎన్ఐటీ వరంగల్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ చదివారు. అనంతరం ఐఐటీ మద్రాస్ నుంచి ఎంటెక్ పూర్తి చేశారు. తర్వాత అశోక్ లేల్యాండ్ ఆర్ అండ్ డీ విభాగంలో కెరీర్ మొదలుపెట్టారు. ఆ సమయంలో కమర్షియల్ వెహికల్ సిస్టమ్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎన్విరాన్మెంట్స్ మీద ఆయన అనుభవం సంపాదించారు. ఈవీట్రాన్స్ సంస్థ ఎలక్ట్రిక్ బస్సుల తయారీని వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో లక్ష్మీనారాయణ అనుభవం, కార్య దక్షత తమకు ఉపకరిస్తాయని ఆ సంస్థ భావిస్తోంది. లక్ష్మీనారాయణ నియామకం విషయాన్ని ఈవీట్రాన్స్ సంస్థ లింక్డ్ఇన్ ద్వారా స్వయంగా వెల్లడించింది. 2006-13 మధ్య డిప్యూటేషన్ మీద సీబీఐకి వెళ్లిన లక్ష్మీనారాయణ.. జాయింట్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారని.. ఈ సమయంలో ఆయన అనేక హైప్రొఫైల్ కేసులను దర్యాప్తు చేశారని కూడా ఈవీట్రాన్స్ గుర్తు చేసింది. తెలంగాణ ఆర్టీసీలో నడుస్తోన్న ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులను ఈ సంస్థే తయారు చేసింది. ఒక్క తెలంగాణ ఆర్టీసీనే కాకుండా.. ముంబై, పుణే, గోవా తదితర ప్రాంతాల్లో ఈ సంస్థ తయారు చేసిన ఎలక్ట్రిక్ బస్సలు పరుగులు తీస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈవీట్రాన్స్.. దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్ ఆపరేటర్‌గా అవతరించింది. ఇదిలా ఉండగా.. లక్ష్మీనారాయణ భార్య ఇటీవల ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లో రూ.2.58 కోట్లు మోసపోయిన సంగతి తెలిసిందే. ట్రేడింగ్ నిపుణులమని పరిచయం చేసుకొని.. భారీ లాభాలు ఆశచూపిన స్కామర్లు ఊర్మిళను మోసం చేశారు. దీంతో లక్ష్మీనారాయణ దంపతులు జనవరి నెలలో సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.

## భారత్ దెబ్బ.. పాక్ అబ్బా!




భారీ హైప్‌తో మొదలైన భారత్ - పాక్ మ్యాచ్ వన్ సైడ్‌గా జరిగింది. టీమిండియా బౌలింగ్ విభాగం ముందు పాకిస్తాన్ బ్యాటర్లు చేతులెత్తేయడంతో టీమిండియా ఘన విజయం సాధించింది. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో సల్మాన్ అలీ అఘా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలుత భారత్ బ్యాటింగ్‌కి రాగా.. ఇషాన్ కిషన్ విధ్వంసంతో భారత్ 175/6 భారీ స్కోర్ చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ 114 పరుగులకు ఆలౌట్ అయింది. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్‌పై భారత్ విజయాల పరంపరం కొనసాగుతోంది. కొలంబో వేదికగా జరిగిన భారత్ - పాక్ గ్రూప్ మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించగా.. పాకిస్తాన్ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. టీమిండియా నిర్దేశించిన 176 పరుగుల లక్ష్యం ముందు తేలిపోయిన పాక్ కేవలం 114 పరుగులకే ఆలౌట్ అయింది. కొలంబోలోని ఆర్.ప్రేమదాస్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ జట్టు కెప్టెన్ బౌలింగ్ ఎంచుకుని, భారత్‌ను బ్యాటింగ్‌కి ఆహ్వానించాడు. అభిషేక్ శర్మను డకౌట్ చేసి సక్సెస్ అయిన పాక్.. ఆ తర్వాత ఇషాన్ కిషన్ విధ్వంసం ముందు తట్టుకోలేకపోయింది. ఇషాన్ కిషన్ పవర్‌ఫుల్ షాట్స్‌తో పాక్ బౌలర్లను చితకబాదాడు. ఆఖర్లో రింకూ సింగ్, శివమ్ దూబే బౌండరీలు బాదడంతో టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్‌ను భారత బౌలర్లు ఆరంభంలోనే దెబ్బ తీశారు. తొలి ఓవర్‌లోనే షాహిబ్‌జాదా ఫర్హాన్‌ను హార్దిక్ పాండ్యా పెవిలియన్‌కు పంపి ఓవర్‌ని మేడిన్ చేశాడు. ఆ తర్వాత ఓవర్‌లో జస్ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీసి పాక్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఇక పవర్ ప్లేలోనే బాబర్ ఆజామ్‌ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేయడంతో పాక్ 4.5 ఓవర్లలో కేవలం 34 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. పాక్ టాప్ ఆర్డర్ కుప్పకూలిన తర్వాత ఆ జట్టు కీపర్ ఉస్మాన్ ఖాన్ అభిమానుల్లో ఆశలు రేకెత్తించాడు. టీమిండియా బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శిస్తూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. హాఫ్ సెంచరీకి దగ్గరగా వెళ్తున్న సమయంలో అక్షర్ పటేల్ బౌలింగ్‌లో షాట్‌కి ప్రయత్నించి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 34 బంతుల్లో ఆరు ఫోర్లు, 1 సిక్సర్‌తో 44 పరుగులు చేశాడు. 73 పరుగుల వద్ద ఉస్మాన్ ఖాన్ అవుటవ్వగా.. ఆ వెంటనే ఐదు పరుగుల తేడాతో మరో రెండు వికెట్లను పాక్ కోల్పోయింది. మొహమ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ వెంటవెంటనే పెవిలియన్‌కు వెళ్లారు. దాంతో పాకిస్తాన్ 78 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. ఇక ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోవడంతో పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయింది. టీమిండియా బౌలర్లలో హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలో రెండు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ దక్కించుకున్నారు.

